



ఆమె చూసింది—సిగ్గుపడ్డాను

ఆమె నవ్వింది—పరవశించాను.

కనుసైగ చేసింది—కలవరపడ్డాను.

కావ్య గీతం పాడింది—నతమతమయ్యాను.

○ ○ ○

'భగవాన్! ఈసారన్నా కరుణించు!' ప్రార్థించాను మనసులో. కొల్లేరు చాంతాడంత ఉంది క్యూ కిరసనాయిల్ క్యూలా!!

"నెక్స్ట్....నెక్స్ట్....నెక్స్ట్!!!

నా ముందు నెక్స్ట్ అయింది-నా వెనుక నెక్స్ట్ అయింది.

ఫలితం—ఏమో—ఎవరికో!!

○ ○ ○

కన్ను, కన్ను-కలిసింది.

మనసు, మనసు-కలిసింది.

వయసు, వయసు-కుదిరింది.

వలపు, వలపు-పెరిగింది.

○ ○ ○

"చూడు. మిష్టర్....!"

"నా పేరు అప్లికేషన్‌లో వుంది?"

"ఓ. ఐ సీ!"

"చూడు. మిష్టర్....!"

"చూస్తూనే ఉన్నాను!"

"ఐసీన్....ఆ చూడ్డం కాదు, సరే! చెట్టుమీద పక్షులెన్నుంటాయి"

"చెట్టుమీద ఉన్నన్ని!"

'నువ్వెక్కి వచ్చిన మెట్లెన్నుంటాయి'!

"నేను దిగబోయేటన్ని!"

"ఈ దేశంలో....ఈరోజున.... ఈ గంటలో .ఈనిముషంలో.. ఈసెకనులో ....మనదేశ జనాభా ఎంత?"

"కొన్నికోట్లు....కొన్నిలక్షలు....కొన్ని వేల....కొన్నివందల....కొన్ని పదుల ....

## ఎం. సుదర్శనరావు

కొన్ని ఒకట్లు!!"

"మనిషికి ఆకలి ఎంతుంటుంది?"

"ఏ డిగ్రీ నడిగినా చెబుతుంది!"

"నహోజ్-నీ డిగ్రీ ఏమని చెబుతుంది?"

"ఈ డిగ్రీలో వ్రాసివున్న ఒక్కొక్క అక్షరం... ఒక్కొక్క అన్నంమెతుకై; ఆ అన్నం మెతుకులన్నీ కలిపితే ఒక అన్నంముద్ద - అలాంటి అన్నంముద్దలు కడుపునిండేవరకూ తింటే, ఆ మనిషికి అంత ఆకలి ఉంటుందని నా అభిప్రాయం!"

"నువ్వు కమ్యూనిస్టువా!"

"కాదు... హ్యూమరిస్టుని!!"

"నీ వాచ్‌లో టైమ్ ఎంతయింది?"

"ముందు మీ వాచ్‌లో టైమ్ ఎంతో చెప్పండి!"

"వాట్ ..అంటే....నీ ఉద్దేశ్యం!"

"ఈ ప్రపంచంలో ఏ మనిషి భావాలు ఇంకో మనిషి భావాలతో సరిపోనట్లే ఏ వాచీ-ఇంకో వాచీ టైంతో సమానంగా ఉండదు. ఖచ్చితమైన టైం కావాలంటే- ఒక స్లో వాచీకి, ఒక ఫాస్ట్ వాచీకి - సరాసరి కట్టుకోవాలి.. ఏదైనా అంతే!"

"అంటే . నీకంటూ ఓ అభిప్రాయం లేదా!"

"నా అభిప్రాయానికి వేల్యూ లేదని.... నా డిగ్రీయే చెబుతుంది!"

"నీ డిగ్రీ విలువెంత?"

"ఓ, సెకను చలికాచుకునేంత!"

కొంత సేపు నిశ్శబ్దం. అధికారపు ముసుగుల... ....ఆకారాలు కొంత సేపు తర్జన-భర్జనలు.

"చూడు మిష్టర్.. .!"

"యస్ సార్!"

"నో ...యూ ఆర్ సెలెక్టెడ్!!"

"థ్యాంక్యూ.. . థ్యాంక్యూ సర్!!"

o o o o

ఈల వేశాను... గోలచేశాను పాతాళాన్నించి భూమిమీదకు వచ్చాను. హృదయం పొంగింది. అందుకే ఆమెకో ఉత్తరం, ప్రాణాను-ఆమెకూడా వ్రాసింది. నీత్తరాలతోటలో ఉత్తరాలు దొరికాయి . లలలా... లలలా !!

బొత్తు-బొత్తు పెరిగింది.
కిలోలు-క్వింటాలు!!
మత్తు-మత్తు కలిగింది.
గంజాయిలా-హెరైజన్‌లా!!

o o o

ఆనందం-ఆనందం!!
నోట్లు-నోట్లు-పచ్చనోట్లు!!
ఆశ్చర్యం-ఆశ్చర్యం!!

మూడో అంకెలాముడుచుకున్న నాకు నాలుగంకెల జీతం.

జీతాల-జీవితాలు!
జీవితాల కొద్దీ సరదాలు!!
మధురం-మధురం-జీవితం మధురం
సుఖం-సుఖం-జీవితం సుఖమయం

ఆమె గుర్తొచ్చింది-నడిచాను వడి. వడిగా!!

ఆమె పలికింది-శారికం,
ఆమె వంగింది-కురంగం.
ఆమె నడిచింది-మరాళం.
ఆమె కులికింది-మయూరం.

o o o

అలా కొన్నేళ్ళు-!
కొన్నాళ్ళ తర్వాత!!
ఆశయానికి-ఆశ ఊపిరి.
త్యాగానికి-ప్రేమ ప్రాణం.

అందుకే ఆకర్షణ!
మనసు ప్రేరణ!!
కొన్ని అవయవాల సంఘర్షణ
ప్రళయం కాని ప్రణయం!
అదే-నా జీవితాశయం!!
దూరంగా-ఆమె!
దగ్గరకు వచ్చేస్తోంది!!
కళ్ళతో తాగే అందం!!
ఆమె వదనం-పాదరసం.
ఆమె అధరం-మధురసం.
ఆమె నయనం-హరిచందనం.
ఆమె గళం-శంఖం.
ఇంకా - - - -?
మనసుకో ఎక్స్‌రే!
వయసుకో సెక్స్‌రే!!

o o o o

మోషన్-ప్రీమోషన్!
కాదు....కాదు....నాకొచ్చింది ప్రమోషన్!!
నా-ఆనందానికి-- హద్దులు---లేవు.
పరుగెత్తాను-ఆమె దరికి!!
ఏడడుగులు నడిస్తే-నడిచాను.
చేయి-చేయి కలిపితే-కలిపాను
భుజంమీద చెయివేస్తే-ఓపాట-పాడేను.
"ఐ లవ్ యూ యూ లవ్ మి!"
"ఐ లైక్ యూ-యూ లైక్ మి!"
"ఐ వాంట్ యూ-యూ వాంట్ మి!"
"ఐ కిస్ యూ-యూ కిస్ మి!!"
-అదేదో పాట-పాడేశాను.
నడుం మీద చేయి వేస్తే-ఓఆట ఆడేశాను.
బాత్ రూమో-బాత్ రూమో
రాకండ్ రోలో- రోలు- రోకలో.
అదేదో ఆట-ఆడేశాను.

o o o

రంగు, రంగుల దీపాలు-మంగళ తోరణాలు.
బాజా, భజంత్రీలమంగళ వాయిద్యాలు.
వేదమంత్రాలు-మంగళ సూత్రాలు!
మూడు ముళ్ళు-రాగ బంధాలు!!
ఆశీస్సులు-దీవెనలు,
అక్షతలు-శ్రీరామరక్షలు.

o o o

అగరు ధూమాలు-మత్తు గొలిపే మరుమల్లెలు.
అలంకారాలు-నూత్న వస్త్రాల రెపరెపలు.
అందించిన పాలగ్లాసు!
నవ సిగ్గు-చిరునవ్వు!!
యవ్వనం-నవ యవ్వనం.
వలపుల తలపులు-మూసిన తలుపులు
అదో ఆనందం-అదో అనుభూతి
ఈదేరే కోరికల వెచ్చని ఉత్సాహం!!
గుండె అగినంతగా.

o o o

చాలు-చాలు-చాలు
నాకీ జీవితం చాలు!
చాలు-చాలు-చాలు

నాకీ క్షణం వదివేలు!!

"చాలు-చాలు-చాలు!!"

"ఏం చాలురా!" రూమ్మేటు అరుపు

"చాలు-చాలు-చాలు!!"

"ఒరేయ్! నిన్నేరా! ఏంచాలురా!" రూమ్మేటు అదిలింపు

కల చెదిరింది-కథ మారింది.

అదిరిపడి లేచాను అయిపోయింది. అంతా అయిపోయింది. మామూలే! మళ్ళీ మామూలే!!

స్థితి తెలిసింది-గతం మెదిలింది.

o o o

చదువు-యూనివర్సిటీ-డిగ్రీ- ఉద్యోగాన్వేషణ.

"నో వేకేన్సీ" - "నో రికమండేషన్స్"-"నో మామూల్స్!!!"

అదీ కథ-ఇదే వ్యథ.

o o o

"ఏం చాలురా!" "చెప్పవేం?"

"ఈ జీవితం చాలు!" ఎక్కిన మత్తులో గిచ్చాడు-మత్తు వదిలింది.

"ఇదంతా కలా!"

"ఏం కలరా?"

"కాదు....కాదు....నిజం!"

"ఏం నిజం?"

"ఈ జీవితం!"

"ఏం జీవితం?"

"నా కల!"

"ఏం కల?"

"నా బొంద!!"

"అయితే వదుకో!!!"

వడుకుంటూ పాడుకున్నాడు. కన్ను మూసినా ఆమె రూపమే-కన్ను తెరిచినా ఆమె రూపమే!"

టాకింగ్ - టాకింగ్ - టాకింగ్ -సో నియర్!

వాకింగ్-వాకింగ్ వాకింగ్-సోఫార్!

డ్రీమింగ్-డ్రీమింగ్-డ్రీమింగ్ - సో డియర్!!!

నిద్ర చెదిరిన నా రూమ్మేటు:-

బెగ్గింగ్ - బెగ్గింగ్ - బెగ్గింగ్ - నో ఫియర్!?!

"నో, నెవ్వర్-నో, నెవ్వర్-నో, నెవ్వర్!!"

అరిచాను రూమ్ అదిరేలా! రూమ్మేటు నవ్వుతూ నావంక చూచాడు-నేను సిన్సియంగా చూచాను. నవ్వాడు-నవ్వాను-నేనూ నవ్వాను.

యిరువురి కన్నుల్లో బాష్పబిందువులు.

అవి క్రిందకు జారవు-జారలేవు.

జారీ-జారీ-అవీ అలసిపోయాయి.

ఆ చిరునవ్వుల వెనుక -

చెదరిన కలల-నిరుద్యోగ బ్రతుకుల-దీనారావాలు!!

ఇలా-ఎన్నో, ఎన్నెన్నో, ఎన్నెన్నెన్నో-!!

అలా-ఎందరో, ఎందరెందరో, ఎందరెందరెందరెంద.... ★

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 3-5-1039/1 · Narayanaguda, Hyderabad-20 & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1, Chikkadpalli, Hyderabad-500 000.